# ఎ డర్టీ స్టోరీ

రెండు శరీరాలు, రెండు ప్రవృత్తులు, రెండు ఆత్మలు ఉన్న స్త్రీ పురుషుల సాంగత్యం, సాహచర్యం ఒక రసమయమైన హరివిల్లు. దీని ప్రాకృతిక సప్తవర్ణాల సందుల్లో అసంఖ్యాకమైన రంగులు! 'యూ సిల్లీ!' అనుకునే స్థాయినుంచి 'యూ స్టుపిడ్!' అనుకునే చిక్కదనంలోకి దూసుకుపోయే దాంపత్య పరిణతిలో ఎన్ని ఆకర్షణలు, ఎన్ని అనుభూతులు! ఎన్ని మెరుపులు, ఎన్నెన్ని చైతన్యాలు!

"మగాళ్ళవన్నీ కుళ్ళు బుద్ధులే!" ఈ వాక్యం ఉచ్చారణా రీతిని బట్టి, ప్రాశస్త్యాన్ని బట్టి మా ఆవిడ రాజ్యం మనః స్థితిని పసిగట్టేయొచ్చు.

తను ముచ్చటపడి నూట యాభైకి కొనుక్కున్న చీరకంటె ఎదురింటావిడో, అమ్మాయో కొనుక్కున్న చీర బాగుందని ఎదుటికి అనేశానా — అది నూట ఇరవైకి కొన్న చీరన్న విషయం తెలిశాక — 'మగాళ్ళ కన్నీ కుళ్ళు బుద్ధులే' అనడం ఒక తీరు.

"మీ ప్యాంట్లూ, షర్ట్లూ అంతే అరగవ్వూ, చిరగవ్వూ — మీకు చిరిగే ప్రతి జతకీ మావి నాలుగైదు చీరలు తునాతునకలై పోతాయి. కాని మీరు కొనుక్కునే ప్రతి జతకీ మాకు ఆరు చీరలు కొంటారా? మాకు కొన్నప్పుడల్లా కొనుక్కుంటారు! మగాళ్ళవన్నీ కుళ్ళు బుద్ధులే!" ఏదో మోస్తరు.

"అబ్బో! ప్రజ్ఞా ధురంధరులు ... సినిమాలకు ఇంట్లో మనిషి ఎలా జ్ఞాపకం వస్తుంది—పేకాట వాళ్ళూ ... వాళ్ళతోనే ... ఛీ! మగాళ్ళవి కుళ్ళు బుద్ధులు!" దీని సంగతి వేరు.

ఇలా చెప్పుకుంటూ పోతే కథ కాదు కాని ఒక పురాణం అయి కూర్చుంటుంది, ఇంట్లోంచి కదలలేని బరువెక్కిపోయి.

అలా వాళ్ళచేత అనిపించుకోవడం కొండొకచో నైనా ముచ్చటగా ఉండకపోదు. కాని ఎవరం ముచ్చట పడ్డామని మాత్రం వాళ్ళకు తెలిసిపోకూడదు! కవుల చంద్రుణ్ణి పట్టినట్టు భార్యచేత ఆడిపోసుకోవడం అందంగా ఉంటుంది. అల్లాంటిది కాదేమో ఈ సారి! ఎ డర్టీ స్టోరీ.

నరసింహమూర్తిగారింటి పొరుగున నేను పదిహేనేళ్ళు అద్దె ఇంట్లో ఉన్నాను. ఆ ఇంట్లో వాళ్ళందరూ నాకు తెలుసు. అలాగే ఆయన పిల్లలందరికీ నాకు తెలుసు. కొంతమంది నాకంటె పెద్దవాళ్ళూ, కొంతమంది బాగా చిన్నవాళ్ళూ. వాళ్ళ మూడో అమ్మాయి మోహిని. అది అప్రస్తుతం. ఆ అమ్మాయి నేర్పుగా పెళ్ళి చేసుకుని దూరంగా గుట్టుగా కాపరం చేసుకుంటోంది.

నేను పూర్వం నరసింహమూర్తిగారి ఇంటి పొరుగు నుంచి మరో నాలుగు సార్లు ఇళ్ళు మారినా, చివరకు దునియా గోల్ హై అన్నట్టు వాళ్ళింటి ఎదురిల్లే కొనుక్కోవడం జరిగింది.

నేను గృహప్రవేశం చేసిన కొన్నాళ్ళకు జరిగిన సంఘటన ఇది—మూర్తిగారి ఇల్లు కోలాహలంగా ఉంది. దాని క్కారణం ఆయన కడసారపు కొడుకు విస్సుగాడికి పెళ్ళి కుదరడం. పెళ్ళివారు మూర్తిగారికి బాగా తెలిసిన వారట. కావలసిన వారట.

"విస్సుగాడు పెళ్ళికొడుకవుతున్నాడు!" నేను బయటకు అన్నాను.

"ఏం? కాకూడదా? భేషుగ్గా కావచ్చు. లక్షణంగా మెడిసిన్ చదువుకున్నాడు. ఎక్కడో ఇంత జీతం తెచ్చుకుంటున్నాడు. దూరమేమిటి, దగ్గరేమిటి—ఈ రోజుల్లో దేశం ఆ చివరి నుంచి ఈ చివరికి ఇరవై నాలుగు గంటల్లో చేరవేయగలిగిన సదుపాయా లున్నాయి."

"సంతోషమే!" నేను అక్కడికి ఆ సంభాషణ తుంచేశాను.

సాయంకాలం నేను క్లబ్బుకి బయలుదేరే సన్నాహంలో ఉన్నాను. ఒక ముత్తైదువు కుంకుమభరిణ

**వి. వి. బి. రామారావు**

పట్టుకుని పట్టుచీరతో లోపలికి వచ్చింది.

నేను గదిలోకి తప్పుకున్నాను. ఆవిడ లోపలి కెళ్ళి రాజ్యంతో ఏం చెప్పిందో, ఒక రెండు మూడు నిముషాల తర్వాత వెళ్ళిపోయింది.

నేను జోళ్ళు తొడుక్కుంటూ ఉండగా రాజ్యం నన్ను అడ్డగించింది. "ఇవాళ్టికి క్లబ్బుకి వెళ్ళడం ఒక గంట వాయిదా వెయ్యాల్సిందే!"

"అంటే?"

"విస్సుగాడికి తాంబూలాలట... ఆవిడ మరీ మరీ పిలిచి చెప్పింది. నే నొక్కతినే వెళితే బావుండదు! మీరూ ..."

"బావుంది — చెప్పకుండ, పెట్టకుండా నే నెందుకు?"

"ఏం? అల్లుడి గారిలా అలుగుతున్నారా! ఎంత అయినా బావమరిది లాంటి వాడు కదా! పెళ్ళి ఆ సంబరం చూస్తే ఏం పోతుంది?" పరుషముంది రాజ్యం. [illegible]

"మోహి...వచ్చిందా?"

"ఏం, ఆవిడగారు వస్తేగాని మీరు వెళ్ళ కూడదా? ముగ్గురు పిల్లలున్నా... ఛీ! పోదు... మగాళ్ళ బుద్ధులింతే!"

"అబ్బే, అదికాదు..."

"ఏది కాదు?"

"పానీ పెళ్ళికొడుకు..."

"తాంబూలాలు పుచ్చుకోడానికి పెళ్ళికొడు కెందుకు! మూరాఘోరం. ఏదో మాట ఖరారండి చేసుకోడానిక్కాని...లేవండి."

నా మనసులో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయి.

విస్సుగాడు నాకు బావమరిది లాంటి వాడు అని నా మోహాన అంది రాజ్యం. వాడు నాకు నిజంగా బావమరిదే అవును— నాకు అప్పటికి ఈ రాజ్యంతో పెళ్ళి కాకపోయి ఉంటే! గతం స్మరామి.

ఇంతలో నరసింహమూర్తిగారు రానే వచ్చారు.

"మీరు రావాలి...మాకు ఆంతరంగిక మిత్రులు. మా పిల్లలందరికీ మీరంటే...మీ సమక్షంలో కాబోయే వియ్యాలవారు..."

ఆయన వెనకాలే నవ్వుకుండలా ఆయన వంకే చూస్తూ వింటున్నాను నేను.

"అక్కడికే బయలుదేరుతున్నాం, బాబయ్య గారూ!" రాజ్యం వచ్చేసింది. పిలవడాని కొచ్చిన ఇద్దరూ పక్క ఇంటిలోకి వెళ్ళారు.



నేను కుర్చీలో కూలబడ్డాను.

మళ్ళీ ఆ ఇంటిలోకి వెళ్ళడమా! ఎలా? ఎలా?

ఆ గదీ, ఆ పందిరిమంచమూ, ఆ తోట, ఆ సూయి, ఆ వంక నెలవంక... మల్లీశ్వరి సినిమా పాట గుర్తు వచ్చింది.

ఈ ఇల్లు కొనుక్కోకపోయి ఉంటే...

నిజానికి ఈ ఇల్లు కొనడానికి నేను కొంత తటపటాయించాను. కాని మా ఆవిడ పట్టు అల్లాంటిది.

"ఏం ? ఇంటికి ఏమైంది? నిక్షేపంలా ఉంది. మనం చాలా రోజులున్న వీధి. అందరూ ఎరిగున్న జనం. లక్షణమైన ఇల్లు—వాళ్లేం చెడిపోయి అమ్మడం లేదు."

నా మనసులోని మాట, ఆరాటం ఆడమనిషి రాజ్యానికేం తెలుస్తుంది! లేదా, ఆడది కాబట్టే, నా మనసు తెలుసు కాబట్టే ఈ ఇల్లు కొనమని బలవంతం చేస్తూందా?

ఆడదాని మనసు అర్థం చేసుకోడం ఎవడి తరం!

"పదండి! అంతా వచ్చేసి ఉంటా రీపాటికి!"

ఈమధ్య శ్రావణ శుక్రవారానికొన్న పట్టు చీర నాఫ్తలీన్ బాల్స్ పరిమళాన్ని గుబాళిస్తూ ఉండగా, చీర గరగరల్ని శ్రావ్యమైన సంగీతంలా మైమరచి వింటూ వీధిలోకి వెళ్ళి, వరండామీద కాపేపు మంచుని ఇరుగు పొరుగు పిలవబడని వాళ్ళ వంక ఒకమారు చూసి చరచరా మెట్లు దిగి తనకే పెళ్ళయిపోతూందన్నంత సంతోషంతో నరసింహ మూర్తిగారి గుమ్మం ఎక్కింది.

పెద్ద వెండిపళ్ళెం—అందులో తమలపాకులు, ఉప్పు చెక్కలు, అరటిపళ్ళు, గంధపు గిన్నె, పన్నీరు బుడ్డి.

ఆ పళ్ళెం చూడగానే బీరువాలో ఉండవలసిన అడ్డాకు గుర్తొచ్చింది. నేను అడ్డాకు వంకే చూస్తూ ఉండడం అన్నీ గమనించగల నేర్పును సాధించిన మా ఆవిడ గుర్తించేసింది.

"ఆవిడ అమ్మాయి తల్లి !" అంది నావంక కొరకొరా చూస్తూ. "వాళ్ళు వాళ్ళ వూరునించి వచ్చి ముందనుకోకుండానే ఈ...అంటుచేత సామాన్లు అవీ ఏవీ తెచ్చుకోలేదు. బాజయ్యగారి ఇంటిలోవే వాడుతున్నారు."

నాకు అర్థం అయిపోయింది.

మా పెళ్ళినాటి అడ్డాకు, మా బీరువాలో కొన్ని గంటల కిందట వరకూ ఉన్న అడ్డాకు నరసింహ మూర్తిగారిదేనని పెళ్ళికూతురు తల్లికి చెప్పాలని రాజ్యం ఉద్దేశం. నే నొక్క వెర్రిబాగులాడినని కూడా. ఏ ఆడదానికి తన భర్త తెలివితేటలమీద నమ్మకం ఉంటుంది! పిచ్చి రాజ్యం!

పన్నీరు బుడ్డి బహుశా ఐదో ఇంట శరభయ్యగారి దవచ్చు! గంధపు గిన్నె ఎవరిదై ఉంటుంది?

"ఈయన పెళ్ళికూతురు తండ్రిగారు..." ఒకాయన మరొకాయన్ని చూపించాడు.

"బాబూ, తమరు..." ఆయన ప్రశ్న పూర్తి చెయ్యలేదు. నా మొహంలో ఆలోచన అతని ప్రశ్నకు నేచురల్ బ్రేక్ వేసిందేమో !

"ఈ వూర్లోనే ఉద్యోగం....కాలేజీలో లెండి. జంతుశాస్త్రం...అదే—అదే— బి. యస్సీ వాళ్ళకే... అర్నెల్ల క్రిందట...ఈ ఎదురిల్లే...కొనుక్కున్నాం... పిత్రార్జితం కాదు, స్వార్జితమే..."

నేను గొంతెత్తి సమాధానాలు చెప్పాల్సి వస్తూంది. అందరూ నావంకే చూస్తున్నారేమోనని భయం వేసింది.

"పెళ్ళికూతురిని ఇలా తీసుకురండే!"

'రండే' అనేసరికి ఏమిటో మనసులో మోహిని మరోసారి మెదిలింది. సంస్కృతంలో 'కోహం రండే!' అన్న మాటా జ్ఞాపకం వచ్చింది.

"వస్తూంది!" లోపలనుంచి జవాబు.

బొమ్మకి చీర కట్టేసినట్టుంది. పసుపులో వదనం మిలమిలా మెరిసిపోతూంది. బుగ్గన చుక్క, నుదుటన కల్యాణం బొట్టు. అమాయకమైన కళ్ళు. నిస్సంకోచంగా కళ్ళెత్తి నావంక చూసింది. చీర సరిగా కట్టుకోడం రాని వయసు...పల్లెటూరి వాతావరణంలో పెరుగుదల.

"మాస్టారూ!" ఆ అమ్మాయి నోరు విప్పిందో లేదో కాని ఆ మాట విని నా నోరు విడిపోయి ఉంటుంది. "నా మాట ఎవరూ వినిపించుకోడంలేదు. నాకు ఈ పెళ్ళి ఏమాత్రం ఇష్టం లేదు...మీరయినా చెప్పండి వీళ్ళకి."

ఆడపిల్లలు నవలా సాహిత్యం చదివి చెడిపోతున్నారనేవాళ్ళకి చూపించి బుద్ధి మేల్కొల్పదాని కిక్కడో ఉదాహరణ. ఈ అమ్మాయి ఏం చదివిందో గాని మనసు ఎంత ఎదిగిపోయుంది !

"తమ్మ భడవా!" కొట్టలేదు కాని కొట్టినంత పన్జేసి ఆ అమ్మాయిని లోపలకు తీసుకుని వెళ్ళిపోయారు.

ఆ అమ్మాయి జడలో కుట్టిన చామంతులు చూస్తే కీట్స్ ఆర్న్ పద్యంలో వధ్యశిలకు తీసుకుని పోబడుతున్న దూడ జ్ఞాపకం వచ్చింది.

"మరేం లేదు, బాబూ! అమ్మాయి కొంచెం మాటకారి, అంతే! పల్లెటూరి వాళ్ళమయినా పది క్లాసులదాకా చదివించాం. వచ్చిన సినిమా ఒక్కటైనా వదలకుండా పట్నమెళ్ళి అన్నీ చూస్తుంది. కాలేజీలోనైతే చదవలేదు కాని ఇంటిదగ్గర అది చదవని వారపత్రికా, మాసపత్రికా లేదు."

అమ్మాయి తండ్రి చెప్పుకుపోతున్నాడు.

"నరసింహమూర్తి బావ కడసారపు కొడుకును మీా రెరుగుదురా?"

"ఎరుగుదునండి! నా దగ్గర చదువుకున్నాడు."

"ఇప్పుడు డాక్టరీ చేస్తున్నాట్టనా."

"అలాగే విన్నాను...నేను ఆ అబ్బాయిని చూసి చాలా రోజులైంది."

"డబ్బుకోసం... ఇది అన్యాయం!" కాబోయే పెళ్ళికూతురు గొంతు. ఇదేదో ఇన్వెస్టిగేట్ చెయ్యాల్సిందే. నేను ఆ గదివంక చూశాను.

నా ముఖంలోని ప్రశ్నార్థకం చూసి పెళ్ళికూతురు తండ్రి స్నేహితుడు వివరంగా నాకు చెప్పాడు: "బాబూ, తమరికి తెలియనిదేముంది.... నరసింహమూర్తి బావగారి మూడో అమ్మాయి పెళ్ళికి మావాడు పదిహేనువేల రూపాయలు అప్పు ఇచ్చాడు. ఆ పెళ్ళయి చాలా ఏళ్ళయింది."

నాకు చెబుతున్నాడు ఆ పెళ్ళి ఎలా అయిందో. జీవితం అంటే ఇదే కాబోలు. ఎంత హాస్యం ! ఎంత వ్యంగ్యం! ఎంత గమ్మత్తు !

"ఆ అమ్మాయిని నే నెరుగుదును."






''మా శారా మరి ! రాత్రికి రాత్రి వచ్చి కాళ్ళ మీద పడ్డాడు. మన తాహతుకు అంత కట్నమా అని మేం వారించాం. తల తాకట్టు పెట్టయినా అప్పు తీర్చేస్తానని బావ సొమ్ము సర్దేవరకూ వదల్లేదు. పెళ్ళయి ఇన్నేళ్ళయింది. నోటుమీద మూడేళ్ళ కోసారి పాతిక రూపాయలు జమ చేయించడం కష్టమవుతూంది. పిల్లలంతా పెద్ద చదువులు చదివారు. మీకూ తెలుసుగా. అందరూ వేలే సంపాదిస్తున్నారు. ఒకడు ఇంజనీరు; మరోడు డాక్టరు...మరోడు లెక్చరర్ అందరూ ఒకరికి చెప్పవలసినవాళ్ళే. ఒక్కడూ ఇంటికి కానీ పంపడు. ఈ బ్రాహ్మడు అప్పు ఎలా తీరుస్తాడు చెప్పండి. ఎవరి సరదాలూ, ఎవరి పెళ్ళాలూ వాళ్ళకి ముఖ్యం. పైగా అందరూ ఆస్తి వద్దంటూ ఉత్తరాలు... ఆస్తి కంటె బావకి అప్పే ఎక్కువ ఉందని వాళ్ళకు తెలీదూ...ఇంతకీ ఆస్తి, ఆస్తి అనుకోడానికల్లా ఉన్నదీ కొంపేగా. అది అమ్మేస్తే ఈ పెద్ద కాలంలో ఎక్కడుంటాడు. తండ్రిని పిలిచి పట్టుమని పది రోజు లుంచుకున్నాడా ఒక్కడేనా. పోనీ కడసారవువాడు దీన్ని చేసేసుకుంటే వీళ్ళు కట్నమివ్వక్కర్లేదు. .వాళ్ళు అప్పూ తీర్చక్కర్లేదు... ఉభయతారకంగా ఉంటుంది.''

నేను జాగ్రత్తగా, ఆర్తంగా, సానుభూతితో విన్నాను.

''బాబూ, చివరి కడుగుతాను, ఈ ఆలోచన ఎవరి కొచ్చింది?'' నేను తాపీగానే అడుగుతున్నా ననుకున్నాను. కాని మాట కొంచెం వేగంగా వచ్చేసినట్టుంది.

''నాదే, బాబూ...''

''ఆహా! అది కాదు... డబ్బుకీ దీనికీ లంకె పెట్టడం సమంజసం కాదు. అప్పు చేసినవాడు తీర్చడం న్యాయం... ఇచ్చినవాడు డబ్బు రాబట్టు కోడం న్యాయం. కాని డబ్బు ఇచ్చి, పిల్లనూ ఇచ్చేయడం...''

మా ఆవిడ చరచరా నా దగ్గర కొచ్చేసింది. ''ఎవరో మీకోసం వచ్చారు !'' అంటూ నన్ను సుమారు బలవంతంగా లేవదీసి బయటకు నడిపించేసింది... ఆయన నావెంట పడాలని లేచాడు కాని, మా ఆవిడ వాటం చూసి వెనక్కు తగ్గాడు.

నేను మా గుమ్మంలోకి వెళ్ళేసరికి మా ఆవిడ తలుపుకి వేసిన నా తలకాయంత తాళంకప్ప సాక్షాత్కరించింది.

వేడి కాఫీ తాగాలనిపించింది.దోవలో ఉన్న రిక్షాని కేకేశాను. వేడి కాఫీ తాగుతుంటే ఆలోచనలు ఆవిరిలా మీద మీద కొస్తున్నాయి.

ఆ అమ్మాయి ముఖం, ఆ కళ్ళు, ఆ అర్థన— అవే...అవే నా కళ్ళముందు తిరుగుతున్నాయి.

నరసింహమూర్తిగారు అప్పుచేశారని ఆ డబ్బునే కట్నానికి ముడిపెట్టేసి, పెళ్ళి చేసేస్తే బావుంటుం దన్న లాజిక్ నాకు విపరీతంగా తోచడానికి మరో బలవత్తరమైన కారణం ఉంది.

విస్సుగాడిని నేను చూసి చాలా రోజులైనా, వాడి గురించి అడపా దడపా ఆ నోటా, ఈ నోటా వింటూనే ఉన్నాను. వాడు ఫైనల్ ఇయర్‌లోకి రాకుండానే ఒక ఇంటర్ అమ్మాయిని ప్రేమించేసి హౌస్ సర్జన్సీ చేసేసరికి ఆ అమ్మాయితో విశాఖ రోడ్లు కొలవడం ప్రారంభించాడట. ఒకటి. రెండు సార్లు లాంగ్‌షాట్‌లో వాళ్ళు నా కంట పడ్డారు. వాళ్ళిద్దరికీ అమ్మాయి పెద్ద వాళ్ళు పెళ్ళి కుదిర్చేశా రనీ వాళ్ళే వీడికి దూరంగా ఉద్యోగం వేయించేశారనీ విన్నాను. ఆ సంబంధమే నిజమైతే ఈ పిల్ల సంగ తేమిటి?

ఈ అమ్మాయికి ఈ సంగతి తెలిసే ఉంటుంది. అందుకే ససేమిరా ఈ పెళ్ళి తనకు వద్దని నెత్తి మొత్తుకుంటూంది. కాని ఆ అమ్మాయి మాటా, నా మాటా ఎవరు వింటారు? మరో రెండు క్షణాలు



పిచికకోసం...

ఫోటో:- ఎల్. ఆర్. గ్రోవర్ (రోహతక్)

రాజ్యం నన్ను అక్కడ ఉండనిస్తే నేనే చెప్పేద్దును. ఒక్క నిజం చెప్పి ఒక జీవితాన్ని నిలబెట్టడం మన ధర్మానికి విరుద్ధమైనది కాదుగదా!

నేను క్లబ్బునుంచి వచ్చేసరికి తొమ్మిదైపోయింది.

కేవలం ఆలోచనల వల్ల సమస్యలు పరిష్కారం కావు. చెయ్యాల్సిన పని చెయ్యాలి.

"ఎలాగైనా మగాళ్ళనిపించుకున్నారు!"

నోట్లో ముద్ద పెట్టుకోబోతూ ఉండగా ప్రారంభించింది రాజ్యం.

"ఎందుచేత?"

"వెయ్యి అబద్ధాలాడి ఒక ఇల్లు నిలబెట్టమని చెబుతారు మనవాళ్ళు ... ఆ అబ్బాయికి పెళ్ళికాకుండా కడివెడు పాలలో మజ్జిగ చుక్క వేశారు కదా! ఏ, మగాళ్ళవి కుళ్ళు బుద్ధులు. వాళ్ళ పిల్ల పెళ్ళిచేసుకుని వెళ్ళిపోయినందుకు మీకు అలక రావమ్మ, కానీ ఏడేం చేశాడు మిమ్మల్ని... వాడికి పెళ్ళయితే మీ కేమిటట, నొప్పెం?"

"నాకు తెలిసింది చెప్పాను ... అదీ ..."

"మీకు తెలుసు .... ఎలా తెలుసు? చెప్పాడు మాటే కదా!"

"ఆ అమ్మాయి బ్రతుకు ..."

"ఏమవుతుంది? తాళికట్టిన వాడు పిలుకోక ఏం చేస్తాడు?"

"అందరూ నీ భర్తల్లాంటి వాళ్ళే ఉంటారా, రాజ్యం!" నేను ఘాటుగా అనేశాను. నా హెచ్చరికని రాజ్యం శంకిస్తూంది... నేనేదో కక్ష సాధిస్తున్నానని నా మీద అలోపణ.

కాని అసలు కారణం ఇదెందుకు కాకూడదు? తనకు — కొంతకాలమే ఐనప్పటికీ — చేసింది అన్యాయమే కదా! దానికోసం వాళ్ళ కుటుంబం అందరి మీదా కక్ష కట్టి ఆ పెళ్ళి చేయించేసి ఆ తరవాత ఆ కుర్రాడు ఈ పిల్లని పిలుకోకుండా వదిలేస్తే ... లేకపోతే తాంబూలాలు పుచ్చుకున్నాక, పెళ్ళి జరగకపోతే వాళ్ళ పరువు గంగలో కలుస్తుంది. కలవదూ మరి. అదే కదూ రాజ్యం కాంక్ష! పెద్దింటమ్మాయిల్లో, కూడని అమ్మలక్కలు అందరూ ఇదో పెద్ద చర్చా విషయంగా తీసుకుని ఆర్చాలూ, తీర్చాలూ వెలిసి వాళ్ళింట్లో ఎవరు మట్టుకు పోయినవాళ్ళు" అంటూ...ఆ అమ్మాయి అదే ... ఇప్పుడెక్కడో కాపరం చేస్తుందట లెండి ... అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతూ ఒకటి అంటూ, ఒకటి ఉద్దేశిస్తూ ... ఒకటి ఊహిస్తూ చెప్పుకోడానికి కాదూ!

"వాళ్ళు తాంబూలాలు ఇవ్వలేదు!" నా ఆలోచన చూసి రాజ్యం ఇక నేను ఏమీ మాట్లాడనని తెలుసుకుని తనే అంది.

"ఏం? దానికీ నేనేనా బాధ్యుణ్ణి?"

"వాళ్ళు ఇవ్వలేదంతే. దీనికి బాధ్యులెవరో తెలిసినవాళ్ళకే తెలుస్తుంది. సంబంధం చెప్పడానికి వచ్చారు. మరి అప్పు తీరడమెలా?"

"అది, వాళ్ళూ వాళ్ళూ చూసుకుంటారు" నేను మాత్రం తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాను.

ఎప్పటిలా అంతేక ఉదయం నాలుగింటికే బిగ గాలిలో తేలిపోతున్నట్లు ఉంటుంది. *